కనుల పండువగా పూజలు

- హనుమాన్ స్మరణతో మార్మోగిన మాసాయిపేట్
- పలుచోట్ల ఆలయ వార్షికోత్సవాలు

కడెం: మండలంలోని మాసాయిపేట్‌లో సోమవారం శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. గోపూజ, గణపతి పూజ, రక్షబంధనం, మూలమంత్ర హోమం తదితర పూజాది కార్యక్రమాలు జరిపించినట్లు అర్చకులు చంద్రశేఖర్ శర్మ, చైర్మన్ కొరిపెల్లి దినకర్‌రెడ్డి తెలిపారు. మహిళలు మంగళహారతులతో ఆలయానికి వచ్చి పూజలు చేశారు. సంప్రదాయ వాయిద్యాలు, హనుమాన్ నామస్మరణతో ప్రధాన వీధుల గుండా గ్రామస్తులు ర్యాలీగా ఆలయానికి చేరుకున్నారు.

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో శ్రీ మహదేవ అన్నపూర్ణ ఆలయ వార్షికోత్సవం నిర్వహించారు. అర్చకులు కీర్తి రాఘవశర్మ, రాజశేఖరశర్మ ఆధ్వర్యంలో శాంతిపఠనం, గణపతిపూజ, పుణ్యాహవచనం కార్యక్రమాలు నిర్వహించారు. మహాఅన్నదానం చేశారు.

ఘనంగా అనఘాష్టమి పూజ

ఖానాపూర్: మండలంలోని బాదనకుర్తి పంచాయతీలోని చింతల్‌పేట్ దత్తాత్రేయ స్వామి ఆలయంలో సోమవారం అనఘాష్టమి వ్రత పూజ ఘనంగా నిర్వహించారు. అర్చకులు బొమ్మెన రాజశేఖర్‌శాస్త్రి ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు జరిపించారు.

అమ్మవారి ఆలయం ప్రారంభం

లక్ష్మణచాంద: మండలంలోని పీచర గ్రామంలో సోమవారం అమ్మవారి ఆలయం ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రాజేశ్వర్, రాజాలత, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని శ్రీనగర్‌కాలనీ శ్రీ అభయ వీరాంజనేయస్వామి ఆలయ ఎనిమిదో వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వారి ప్రతిమలకు పంచామృతాలతో అభిషేకం చేసి పూలతో అలంకరించారు. అనంతరం అన్నదానంచేపట్టారు. ఆలయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొద్దుల భానుచందర్, రాకేశ్‌సింగ్, కోశాధికారి కొత్తూరు సాయినాథ్, రాజు, లక్ష్మణ్ తదితరులున్నారు.



కడెం : మాసాయిపేట్‌లో మంగళహారతులతో భక్తులు



లక్ష్మణచాంద : పీచరలో అమ్మవారి వద్ద..



కడెం : ర్యాలీగా అభయాంజనేయస్వామి ఆలయానికి వస్తున్న భక్తులు

భైంసారూరల్: మండలంలోని దేగాం గ్రామంలో సాయిబాబా ఆలయ 13వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు వేకువజాము నుంచే పూజలు చేశారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపన

- పాపహరేశ్వర ఆలయంలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పూజలు

బాసర: మండలకేంద్రంలోని శ్రీ పాపహరేశ్వర ఆలయంలో ఉత్సవమూర్తుల విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం ముగిసింది. చివరిరోజైన సోమవారం యంత్ర ప్రతిష్ఠాపన, విగ్రహ ప్రాణప్రతిష్ఠ, మహాపూజ బలిహరణం, మహాహారతి మంత్రపుష్పం జరిపించారు. మహిళలు మంగళహారతులతో తరలివచ్చి మహాహారతి, మంత్రపుష్పం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.25.60 లక్షలు, బాసర గ్రామస్తులు సేకరించిన రూ.6.40 లక్షలతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వేదభారతి పీఠం పీఠాధిపతి విద్యానందగిరి స్వామీజీ, వేద విద్యానందనాథ మహారాజ్, మంగి రాములు మహరాజ్, ధర్మభూషణ మహాదేవ్ మహరాజ్, భూమన్న మహరాజ్ వైదిక బృందం తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.



ఆలయం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయండి

లక్ష్మణచాంద: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో రాధ అన్నారు. సోమవారం మండలంలోని రాచాపూర్, పొట్టపెల్లి గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపికకు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపీడీవో పరిశీలించారు. అనంతరం పొట్టపెల్లి(కే) నర్సరీని పరిశీలించారు. పండ్లు, పూలు, ఔషధ మొక్కలను పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యదర్శి ప్రియాంక, శ్రీనివాస్ ఉన్నారు.

దస్తురాబాద్: మండలంలోని గొడిసేర్యాల, మున్యాల గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను, నర్సరీలను ఎంపీడీవో రమేశ్ పరిశీలించారు. ఎంపీవో రమేశ్ రెడ్డి, కార్యదర్శులు రామకృష్ణ, రంజిత్ ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపీఓ తిరుపతిరెడ్డి పరిశీలించారు. లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నట్లు కార్యదర్శి రాథోడ్ కైలాస్ తెలిపారు.

కుంటాల: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వేను వేగవంతం చేయాలని డీఎల్‌పీవో సుదర్శన్ పేర్కొన్నారు. మండలంలోని అంబకంటిలో సర్వే పరిశీలించారు. ఎంపీవో ఎంఏ రహీంఖాన్, కార్యదర్శులు సుమన్, టీఏ జైసింగ్ ఉన్నారు.

ఖానాపూర్: లబ్ధిదారుల వివరాలను పంచాయతీ సిబ్బంది విధిగా యాప్‌లో నమోదు చేయాలని ఎంపీడీవో సునీత అన్నారు. మండలంలోని దిలావార్‌పూర్, కొత్తపేట, గోసంపల్లె, బావాపూర్(కె) గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరు పరిశీలించారు. ఎంపీవో రత్నాకర్‌రావు తదితరులున్నారు.



రాచాపూర్‌లో పరిశీలిస్తున్న ఎంపీడీవో రాధ

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఖానాపూర్: పట్టణంలో తాగునీటి ఎద్దడి నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. సోమవారం అమృత్-2 స్కీం కింద మంజూరైన తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్, నాయకులు జన్నారపు శంకర్, పరిమి సురేశ్, తొంటి శ్రీనివాస్, షబ్బీర్‌పాషా, దయానంద్, నిమ్మల రమేశ్, జహీర్ అహ్మద్, రాజేశ్వర్, గంగాధర్, శేషాద్రి, ఖాజా తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్ నియోజకవర్గంలోని నిర్మల్ పట్టణం, నిర్మల్‌రూరల్, సారంగాపూర్, సోన్, నర్సాపూర్, దిలావర్‌పూర్, లక్ష్మణచాంద, మామడ మండలాలకు చెందిన 220 మంది లబ్ధిదారులకు సోమవారం తన క్యాంపు కార్యాలయంలో రూ.56 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలం ఏర్పాటుకు వినతి

మామడ: మండలంలోని పొన్కల్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం నిర్మల్‌లో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి జేఏసీ నాయకులు వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వం మండల ఏర్పాటుకు ప్రిలిమనరీ నోటిఫికేషన్ ఇచ్చినా మండలంగా ప్రకటించలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, వీడీసీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, రాజారెడ్డి, కిషన్, ముత్యంరెడ్డి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న మహేశ్వర్‌రెడ్డి

పరామర్శ

సోన్: మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో మాజీ సర్పంచ్ అంకం గంగామణి శ్రీనివాస్ మామ అంకం నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం బాధిత కుటుంబాన్ని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. వీరి వెంట మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణ, నాగయ్య, సాగర్, గంగన్న, గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

అన్నదాతే వెన్నెముక



ముథోల్‌లో రైతుల వేషధారణలో ఓ పాఠశాల విద్యార్థులు

కుంటాల: రైతులే దేశానికి వెన్నెముక అని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం కుంటాలలో మున్నూరుకాపు సంఘం, శాంతినికేతన్, కల్లూరులో వాసవి కళాశాలలో జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. కుంటాలలో రైతు విగ్రహానికి పూలమాలలు వేశారు. విద్యార్థులు.. రైతుల వేషధారణలో ఆకట్టుకున్నారు. మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు తోట రాఘవేందర్, ప్రిన్సిపాళ్లు గట్టుపల్లి శ్రీనివాస్, సంతోష్, డైరెక్టర్లు కడార్ల హరిప్రసాద్, జానకీరాం, ప్రవీణ్ పాల్గొన్నారు.

ముథోల్: మండలకేంద్రంలోని రవీంద్ర పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు రైతుల వేషధారణలో సందడి చేశారు. ప్రిన్సిపాల్ సాయినాథ్, రాజేందర్ పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రం సందర్శన

సోన్: మండలంలోని కడ్తాల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు.. గ్రామ సమీపంలోని వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. విద్యార్థులు.. రైతులను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రైతు దంపతులు గంగవ్వ-చిన్నయ్యను శాలువాతో సన్మానించారు. ఉపాధ్యాయులు రమేశ్‌బాబు, ప్రభాకర్, వాణి, మంగమ్మ, రాధ, శైలజ ఉన్నారు.

రైతులకు సన్మానం

భైంసాటౌన్: పట్టణంలోని ఏఎంసీ కార్యాలయంలో సోమవారం పలువురు రైతులను సన్మానించారు. ఏఎంసీ చైర్మన్ సిందే ఆనంద్‌రావు పటేల్, వైస్ చైర్మన్ ఫారూఖ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని విద్యానగర్‌లోని రైతు విగ్రహం వద్ద తిమ్మాపూర్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో రాజేందర్, మల్లయ్య, చిన్ననర్సయ్య, శంకర్, చిన్నరాజన్న, వెంకట్రాములు, నర్సయ్య, మహేందర్, నర్సయ్య అనే ఉత్తమ రైతులను గుర్తించి వారికి జ్ఞాపికలు అందించి శాలువాతో సత్కరించారు. కడుకుంట్ల రవి, బీసీ రాజన్న, ఆకుల శ్రీనివాస్, సిరిపురం నాగరాజు, రమేశ్, రాములు, దయానంద్ తదితరులున్నారు.



సోన్ : రైతు దంపతులతో ఉపాధ్యాయులు



కుంటాలలో రైతువిగ్రహం వద్ద..



ఖానాపూర్: ఉత్తమ రైతులతో నాయకులు

మస్కాపూర్‌లో బీజేపీ నాయకులు రితీష్ రాథోడ్, అంకం మహేందర్, ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతులను సన్మానించారు. గిరి, భూమన్న, స్వామి, సందీప్, సురేశ్, శ్రీనివాస్, రాజు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలకేంద్రంతోపాటు వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ద్రోణ ఉన్నత పాఠశాలలో రైతు దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

విద్యార్థుల విహారయాత్ర

కడెం: వనదర్శినిలో భాగంగా దోస్త్‌నగర్ అటవీ ప్రాంతంలో జన్నారం పాఠశాలల విద్యార్థులు ఉల్లాసంగా గడిపారు. అటవీశాఖ అధికారులు విద్యార్థులకు క్విజ్, ఉపన్యాసం, ఫ్రాగ్‌జంప్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. డీఆర్వో ప్రకాశ్, ఎఫ్‌బీవో సరిత, వైంకట్ తదితరులున్నారు.

వైద్యశిబిరం

కుభీర్: మండలంలోని నిగ్వా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దంతవైద్యులు నాంపెల్లి అక్షయ్‌కుమార్ 65మంది విద్యార్థులను పరీక్షించారు. మాజీ ఎంపీటీసీ డి.దేవిదాస్, ఎంఈవో విజయ్‌కుమార్, ఎస్‌టీయూ నాయకుడు భూషణ్ ఉన్నారు.

క్షీరాభిషేకం

కుంటాల: పార్లమెంటులో అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షా భేషరతుగా క్షమాపణ చెప్పాలని కుంటాల అంబేద్కర్ సంఘ సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం కుంటాలలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు మట్ట గజ్జారాం, మునీశ్వర్ రాజు, మట్ట భూషణ్, వీడీసీ గజ్జారాం, తేలు రవి తదితరులు పాల్గొన్నారు.

జడ్జికి సన్మానం

ఖానాపూర్: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో సోమవారం ఖానాపూర్ కోర్టు జడ్జి జితిన్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జడ్జిని శాలువాతో సన్మానించారు. కమిటీ సభ్యులు అడిదెల రాజన్న, కొత్తపెల్లి సురేశ్, శ్రీనివాస్, లక్ష్మణ్, రాములు, అశోక్ తదితరులు ఉన్నారు.

జోరుగా చేపల వేట





జిల్లాకేంద్రంలోని కురన్‌పేట్ ఏరియాలో ఉన్న చెరువులో సోమవారం మత్స్యకారులు తెప్పలపై తిరుగుతూ వలలు వేసి చేపలు పట్టారు. ఒక్కో చేప ఐదు నుంచి పది కిలోల వరకు ఉండటంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ చేపలను కలకత్తా మార్కెట్‌కు తరలించేందుకు ట్రేలో ఐస్ ముక్కలు వేస్తూ ప్యాకింగ్ చేశారు. మొదటి రోజు నాలుగు టన్నుల చేపలు పట్టినట్లు మత్స్యకారులు తెలిపారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

పోషకాహారం అందించాలి

భైంసారూరల్: పిల్లలకు పోషకాహారం అందించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ముత్యంరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మహాగాం ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు ఇళ్ల వద్ద ఆహార పదార్థాలను తయారు చేసుకొని వచ్చి ప్రదర్శనలో ఉంచారు. హెచ్‌ఎం దేవిదాస్, కృష్ణ, హరీశ్, రాగిణి పాల్గొన్నారు.

మూడోరోజుకు సమ్మె

ఖానాపూర్: తమ డిమాండ్లు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక రిలే నిరాహార దీక్షలు సోమవారం మూడోరోజుకు చేరాయి. తమకు పెండింగ్ బిల్లులు, గౌరవ వేతనం చెల్లించాలని కోరారు. లక్ష్మి, పద్మ, విజయ, నర్సవ్వ, భాను ఉన్నారు.

అయ్యప్ప పడిపూజ

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్‌లో సోమవారం అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. మామడ, సోన్ మండలాల అయ్యప్ప స్వాములు తరలివచ్చి పాల్గొన్నారు. ఈసందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఇందులో స్వాములు లక్ష్మణ్, వేణుగౌడ్, రామ్‌రెడ్డి, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్రి మార్కెటింగ్ ముసాయిదా పత్రాల దహనం

నిర్మల్‌చైన్‌గేట్: జాతీయ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న అగ్రి మార్కెటింగ్ కొత్త విధానం ముసాయిదా పత్రాలను సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట దహనం చేశారు. ఈసందర్భంగా ఏఐపీకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నంది రామయ్య, వ్యాక సంఘం జిల్లా కార్యదర్శి నూతన్ కుమార్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు, టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ ఢిల్లీ కేంద్రంగా జరిగిన రైతు ఉద్యమ హామీల్లో భాగంగా రద్దు చేసిన రైతు వ్యతిరేక చట్టాలను, దొడ్డి దారిన అగ్రి మార్కెటింగ్ విధానాల పేరిట తీసుకొచ్చేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యత్నిస్తోందని ఆరోపించారు. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పడానికి మోదీ ప్రభుత్వం చేస్తున్న కుట్రను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కలెక్టర్ ద్వారా వినతిపత్రం పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యాక సంఘం జిల్లా అధ్యక్షుడు ఠాకూర్ తిరుపతి, పీవోడ బ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కె.లక్ష్మి, ఏఐపీకేఎస్ జిల్లా నాయకుడు వర్మ గోరేబియా పాల్గొన్నారు.



అగ్రి మార్కెటింగ్ విధానాల పత్రాలను దహనం చేస్తున్న నాయకులు

గణిత దినోత్సవం

నిర్మల్‌టౌన్: శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్ వశిష్ఠ హైస్కూల్‌లో సోమవారం గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత పద్ధతుల నమూనాలను ప్రదర్శించారు. చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, ప్రిన్సిపాల్ మాధవి, డైరెక్టర్ దేవిదాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ గౌతమ్, అధ్యాపకులు చిన్నయ్య, శ్రీనివాస్, ప్రమీల, మహేందర్, సాయినాథ్, హరీశ్ ఉన్నారు.

మామడ: గణిత దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని పొన్కల్, కొరిటికల్ పాఠశాలల్లో క్విజ్, ఉపన్యాసం తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మైస అరవింద్‌కుమార్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు రైతునేస్తం కార్యక్రమం

లక్ష్మణచాంద: మండలకేంద్రంలోని రైతువేదికలో మంగళవారం ఉదయం 10 గంటలకు రైతునేస్తం వీడియో కాన్ఫరెన్సు కార్యక్రమం నిర్వహించనున్నట్లు లక్ష్మణచాంద ఏఈవో పవిత్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరికొయ్యలు కాలిస్తే నష్టాల గురించి శాస్త్రవేత్తలు వివరిస్తారని.. రైతులు రావాలని కోరారు. రైతుబీమాలో తప్పు, ఒప్పుల సవరణకు రైతువేదిక వద్దకు వచ్చి క్లస్టర్ ఏఈవోలను సంప్రదించాలని రైతులకు సూచించారు.

నోట్‌బుక్‌లు పంపిణీ

కడెం: మండలంలోని లింగాపూర్ పాఠశాల హెచ్‌ఎం వెంకటరమణ కుమారుడు సాయి వెంకటనీరజ్ జన్మదినం సందర్భంగా ఎలగడప ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సనాకొసర్, జ్యోత్స్న తదితరులున్నారు.

క్లుప్తంగా

'పంచాయతీ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి'

ముథోల్: గ్రామపంచాయతీ సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ సోమవారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బొమ్మె సురేశ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముథోల్‌లో ఆయన మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులకు నెలకు రూ.26వేలు, ఉద్యోగ విరమణ అనంతరం రూ.10లక్షలు అందించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

ఉపాధి పనులు పరిశీలన

తానూరు: మండలంలోని ఎల్వి గ్రామంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పనులను సామాజిక తనిఖీ బృందం పరిశీలించింది. డీఆర్పీ సునీల్ గ్రామంలో అభివృద్ధి పనులు, క్రీడా ప్రాంగణం, నర్సరీలు, పల్లె ప్రకృతివనాలను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈజీఎస్ సిబ్బంది నరేశ్ తదితరులు ఉన్నారు.

సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ

దిలావర్‌పూర్: మండలంలోని శ్రీ మాతాన్నపూర్ణ పాపహరేశ్వరాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ఉపాధి నిధులు రూ. మూడు లక్షలతో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి సోమవారం పీఏసీఎస్ చైర్మన్ పి.వీ.రమణారెడ్డి భూమిపూజ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రావు పాటిల్, ఎంపీడీఓ అరుణారాణి, ఎంపీవో గోవర్ధన్, ఏపీఓ దివ్యారెడ్డి, ఈసీ అనిల్ రాథోడ్, కార్యదర్శి సునీల్, టీఏలు, తదితరులున్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాత

కుంటాల: మండలంలోని విఠాపూర్‌లో సోమవారం తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళాకారులు గ్రామస్తులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వినియోగంతో నష్టాలు, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఆట పాటలతో వివరించారు. పంచాయతీ కార్యదర్శి ఉత్తం, కళాకారులు ఎలిశెట్టి సుదర్శన్, కదారి రఘునాథ్, సుధాకర్ స్వామి, నాగరాజు, జితేందర్, తోట లక్ష్మణ్ పాల్గొన్నారు.

నీటిశుద్ధి కేంద్రం ప్రారంభం

సారంగపూర్: మండలంలోని అడెల్లి మహాపోచమ్మ ఆలయ సమీపంలో రూ.ఐదు లక్షలతో ఏర్పాటు చేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని ఐకేపీ ఏపీఎం మాధురి ప్రారంభించారు. పట్టాభిరామ వీఓ ఆధ్వర్యంలో నీటి శుద్ధి కేంద్రానికి ఇందిరా మహిళా శక్తి కింద నిధులు మంజూరు చేసినట్లు ఏపీఎం తెలిపారు. సభ్యురాలు నవ్యశ్రీ కేంద్రం నిర్వహించి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. సీసీ సునీత, విఘ్నేష్, భూమేశ్ తదితరులు ఉన్నారు.

కాలభైరవ జన్మాష్టమి వేడుకలు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని బత్తీస్‌ఘడ్ ప్రాంతంలో కాలభైరవ స్వామి జన్మాష్టమి వేడుకలను భవసార్ క్షత్రియ సమాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి దీప, ధూప నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు డి.శ్రీనివాస్, సభ్యులు పెండ్కర్ సురేశ్, రాము, ఆనంద్, అంబేకార్ దత్తు, కిషన్, మోహన్, వికాస్ పాల్గొన్నారు.

బూత్ కమిటీల ఎన్నిక

కడెం: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. చిట్యాల్ అధ్యక్షుడిగా ధర్మాజి రమేశ్, కొండుకూర్ అధ్యక్షుడిగా గొళ్ల సత్తెన్న, దిల్దార్‌నగర్ బూత్‌కు మందపెల్లి మల్లేశ్, పాతమద్దిపడగ బూత్ అధ్యక్షుడిగా దొనికెల రాజేందర్‌ను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఇందులో రమణారెడ్డి, సత్తెన్న, కిష్టయ్య, భూమారెడ్డి, కృష్ణ, తిరుమల్ తదితరులున్నారు.

కలెక్టరేట్‌లో తాగునీరు ఏర్పాటు చేయాలి

నిర్మల్‌చైన్‌గేట్: కలెక్టరేట్‌లో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సీపీఎం నిర్మల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ అభిలాష అభినవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి తొడసం శంభు మాట్లాడుతూ తమ సమస్యలు చెప్పుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు తాగు నీటి కోసం ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎం నాయకులు ఆనంద్‌రావు, ఉయిక భీమ్‌రావు పాల్గొన్నారు.

పొదుపు అలవాటు చేసుకోవాలి

కుంటాల: విద్యార్థి దశ నుంచే పొదుపు అలవాటు చేసుకోవాలని టీజీబీ మేనేజర్ మేఘన అన్నారు. సోమవారం కుంటాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు మండలంలోని కల్లూరు టీజీబీ బ్యాంకుకు వెళ్లారు. బ్యాంకు రుణాలు, చెల్లింపులు, బ్యాంకు సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ మేనేజర్ రాధామోహన్, సిబ్బంది శ్రావణ్, రమ్య పాల్గొన్నారు.